## అర్హత గల ప్రతి ఒక్క దళితునికి పెన్షన్ ఇవ్వాలి : ఎమ్మార్పీస్





**జనసముద్రం న్యూస్ అమాడగురు,11/09/2026**

శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనమల గంగలప్ప ఆధ్వర్యంలో మండల కమిటీ మండలంలో ఉన్నటువంటి అర్హత గల ప్రతి ఒక్క దళితునికి చర్మ కారులు మరియు డప్పు కళాకారులకు ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని ఎంపీడీవో మరియు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యనమల.గంగలోపు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెన్షన్లు దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించిందని అందులో భాగంగా దళితులకు దప్పు కొట్టేవారికి మరియు చర్మకారులకు ఎటువంటి వృత్తి ఆధారిత,శాఖపరమైన ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా స్వీయ ధ్రువీకరణ పత్రం తీసుకొని నూతన పెన్షన్ మంజూరు చేయాలని చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 199 ఎస్ డబ్ల్యూ 30.06.2018,జీవో నెంబర్ 191 ఎస్ డబ్ల్యూ 12.11.2018 మరియు మెమో నెంబర్ 3407491/ఆర్డి. ఎల్/ఏ1/2026,తేది 06.09.2026 గా జీవో విడుదల చేశారని కావున మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామ సచివాలయ సిబ్బంది దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే దళితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వీయ దృవీకరణ పత్రం తీసుకొని నూతన పెన్షన్ కు దరఖాస్తు చేయాలని అందుకు తగిన అవగాహన మీరు కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాసిల్దారు ఎంపీడీవో ఈ విషయంపై స్పందిస్తూ సంబంధించిన సచివాలయాలకు ఈ విషయాన్ని చేరవేసి పెన్షన్లకు ఎస్సీ దళిత కుటుంబాలకు చెందిన పేద రైతులకు సకాలంలో పెన్షన్లు ప్రభుత్వం అందిస్తే యధావిధిగా ప్రభుత్వాలకు ఎటువంటి అప్పటి నిందలు అపోహాలు ఉండవు కావున ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి మంచి గుర్తింపు తేవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో తాసిల్దారు అడ్మిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు యనమల.గంగులప్ప, ఉపాధ్యక్షులు ఎస్ పి నరసింహులు, పేట సురేష్ ఎవరో సలహాదారు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి దొడ్డప్ప ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి దండు ఉత్తప్ప కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు

## సింహపురిలో లక్ష్మీ కళ వైభవంగా దీపపూజ మహోత్సవం

**- తితిదే, ఎస్వీబీసీ, వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వేడుక**
**- పూజల్లో పాల్గొన్న వీపీఆర్ దంపతులు ఎంపీ వేమిరెడ్డి , ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**
**- భగవంతుడే మాతో ఈ సేవ చేయించుకుంటున్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**
**- భక్తులకు స్వామివారి కంకణాలు, పసుపుతాళ్లు, ప్రసాద వితరణ**
**- శ్రావణ శుక్రవారం సందర్భంగా**







**నెల్లూరు, సెప్టెంబర్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శ్రీ మహాలక్ష్మి దీపపూజ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి నెల్లూరు నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది మహిళలు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ), వీపీఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి దీపపూజలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం రాత్రిమన సింహపురిలో తితిదే, ఎస్వీబీసీ ఆధ్వర్యంలో దీపపూజ జరగడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ లక్ష్మీ పూజ కోసం అమ్మవారు తిరుచానూరు నుంచి స్వామివారితో సహా విచ్చేశారని తెలిపారు.

దేవతామూర్తుల విగ్రహాలను నెల్లూరులో ప్రతిష్ఠించి పూజించుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీపీఆర్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో వేమిరెడ్డి దంపతులుగా తాము భాగం కావడం నిజంగా భగవంతుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఏ దైవ కార్యక్రమం అయినా చేయాలంటే భగవంతుడి అనుగ్రహం ఉండాలని, పూర్వజన్మ సుకృతం ఉండాలని అన్నారు. ఇది తాము చేస్తున్న సేవ కాదని. భగవంతుడే తమతో ఈ సేవ చేయించుకుంటున్నారని భావిస్తున్నామని చెప్పారు.

కార్యక్రమంలో అష్టోత్తరశతనామావళి, అమ్మవారి కుంకుమపూజఅనంతరం దీపపూజ నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ స్వామివారి కంకణాలు, పసుపుతాళ్లు పంపిణీ చేయడంతో పాటు ప్రసాద వితరణ చేశారు. మహాలక్ష్మి అమ్మవారి కటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.